మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

గురువారం, ఆగస్టు 31 2023 | పేజీలు




## మీ అభిమానానికి ధన్యుడను



**- మీకు సేవ చేయడం నా కర్తవ్యం నా బాధ్యత**
**- కలెక్టరేట్ ఏర్పాటుతో ఇక్కడ గొప్పగా అభివృద్ధి**
**- ఇది లేబర్ కాలనీ కాదు సంపన్నుల కాలనీ**
**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**వరంగల్, ఆగస్టు 30, మనం ప్రతినిధి :** ఇండస్ట్రియల్ హౌసింగ్ కాలనీ ఎస్ఆర్టీ, టిఆర్టి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ లేబర్ కాలనీ వారు తమ స్థల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సుగమం చేసిన సందర్భంగా కృతజ్ఞతగా మంగళవారం అర్ధరాత్రి లేబరి కాలనీ నుండి అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించి పూలు చల్లుతూ డప్పు చప్పుళ్లతో డిజె మోతలతో ఎమ్మెల్యే నరేందర్ కు ఘనస్వాగతం పలికి పౌర సన్మానం నిర్వహించి ఎమ్మెల్యే కు రుణపడి ఉంటామని భారీ మెజార్టీ తో గెలిపిస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు నాపై చూపిస్తున్న అభిమానానికి ధన్యుడను మీ రిజిస్ట్రేషన్ పక్రియ చేయడం నా బాధ్యత నా కర్తవ్యమని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి కేవలం 10 ఏండ్లు అవుతుంది గతపాలకులు పాలించిన మిగతా సంవత్సరాల అన్ని అభివృద్ధికి నోచుకోకుండా అన్ని మరుగున పడ్డాయి మధ్యలో వచ్చిన నాయకులంతా కనబడి వెళ్లిపోయారు ఎవరు మనపై బ్రతికారు తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించలేదు ఎం చేయలేదు ఇక్కడున్న ప్రజలు ఎవరి జీవనోపాధికి వారు బతికాను తప్ప ఇక్కడున్న పాలకులు వాళ్లకి ఎలాంటి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయలేదు ఆనాడు ఉన్న పాలకులు అజంజాహి మిల్స్ పేరు చెప్పుకొని బతికింద్రు తోళ్ల పరిశ్రమ బీడీ పరిశ్రమ ల మార్కెట్ పేర్లు చెప్పుకొని బతికారు తప్ప ఈ ప్రాంతానికి కంపెనీలు తెచ్చి ఎలాంటి జీవనోపాధి సృష్టించలేదు ఉన్న అజంజాహి మిల్లును కాంగ్రెస్ పాలకులు అమ్ముకున్నారు తోళ్ల పరిశ్రమ అంతరించిపోతుంటే చోద్యం చుశారు కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో సంగెం లో మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేసి మూడు కంపెనీలు ఏర్పాటు చేశారు మన బిడ్డ లకు 10 వేల మందికి ఉపాది అవకాశం దొరికే విదంగా చూసారు.

అక్కడికి వెళ్ళడానికి ఫ్రీ బస్సు సౌకర్యం కూడా ఉంది ఉదయం వెళ్లి సాయంత్రం తిరిగి రావచ్చు, గత పాలకులు అన్నీ కొల్లగొట్టుకుంటూ పోతే మనమంతా నిర్మాణం చేసుకుంటూ వస్తున్నాం, గత పాలకులు వదిలేసిన ఎస్ఆర్టి టిఆర్టి కాలనీ కాదు పక్కనున్న రాంకీ కూడా థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్ చేపియబోతున్న గతంలో ఇక్కడున్న ఎస్ఆర్టి, టిఆర్టి పెద్దలు నన్ను వచ్చి కలిసినప్పుడు వారిని సిఎస్ దగ్గరికి సంబంధిత శాఖ మంత్రి దగ్గరికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కారం దిశగా చూడడం జరిగింది మూడు దశాబ్దాలుగా మగ్గిన ఈ ఎస్ఆర్టి, టిఆర్టి కాలనీ యొక్క రిజిస్ట్రేషన్ ప్రక్రియను మూడు నెలల్లో చేసి చూపించాం ప్రజలకు ఏదైనా సమస్య వస్తే పట్టుబట్టి పనిచేయాలి తప్ప గతపాలకుల లాగా మాట ఇచ్చి వదిలేయకూడదు, గత పాలకులు ఎక్కడిది అక్కడ వదిలేసి వారి ఎదుగుదలకు చూసుకున్నారు నేడు 100 కోట్లతో కూరగాయల మార్కెట్ పండ్ల మార్కెట్ మాంసాహారానికి ప్రత్యేక మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. మనల్ని లేబర్ కాలనీ అని పిలిచి మనల్ని -మిగతా 2లో

# జనగామ పీఠానికి చిక్కుముడి

**-బిఆర్ఎస్ పార్టీలో ట్రిపుల్ రైడ్**
**-కాంగ్రెస్, బిజెపి పార్టీలో అదే పరిస్థితి**
**-జనగామను ఏలేది ఏ రెడ్డో బిఆర్ఎస్ లో పల్లానా ... పోచంపల్లా ? ముత్తిరెడ్డి అవుట్ అన్నట్లేనా?**
**-ఇద్దరు ఎమ్మెల్సీలే .. ఎవరికి దక్కేనో జనగామ శాసనం**
**-నియోజకవర్గాన్ని పట్టుకొని పాకులాడే వారికే పట్టం గెలిచిన వారెవరైనా సరే నియోజకవర్గాన్ని పట్టించుకోకుంటే తిరగ బోనీయం**
**బాస్ ఎవరికి ప్రియారిటి ఇస్తాడోనని కార్యకర్తల టెన్షన్ టెన్షన్**


పల్లా రాజేశ్వర్ రెడ్డి


పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి


ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి


పొన్నాల లక్ష్మయ్య


గిరి కొండల్ రెడ్డి


కొమ్మూరి ప్రతాపరెడ్డి


ఆరుట్ల దశమంత రెడ్డి


ముక్కెర తిరుపతిరెడ్డి


బెజాడి బీరప్ప

**జనగామ, ఆగస్టు 30, మనం ప్రతినిధి :** ఎత్తులకు పై ఎత్తులు వేసి ప్రతిపక్ష పార్టీలను ఎలా చిత్తు చేయాలని ఆలోచించే సమయంలో సొంత పార్టీలలోనే కొట్లాటలు ఎమ్మెల్యే అవడం దేవుడెరుగు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలలో టికెట్ దక్కించుకోవడం కోసం సొంత పార్టీలోనే తీవ్ర పోటీ నెలకొంది. జనగామ శాసనసభ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ టికెట్ కోసం ట్రిపుల్ రైడ్ నడుస్తుంది. ఒక బిఆర్ఎస్ పార్టీలోనే కాదు బిజెపి, కాంగ్రెస్ పార్టీలో అదే పరిస్థితి నెలకొంది. మూడు పార్టీల నుంచి అధిక సంఖ్యలో రెడ్డిలే ... ఒక్కరు మాత్రమే గట్టి పోటీ నిచ్చే బిసి అభ్యర్థి. ఆ రెడ్డిలలో అందరూ హేమాహేమీలే కానీ టికెట్ దక్కేది ఎవరికో ? జనగామ నియోజకవర్గాన్ని రెండు దఫాలుగా శాసనసభ సభ్యుడిగా ఎన్నికైన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పలు వివాదాల్లో చిక్కుకొని సొంత కూతురు తుల్జా భవాని రెడ్డి తో విభేదాలు మొదలు కావడంతో టికెట్ కే ఎసరు వచ్చింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయదుంది మోగించిన పళ్ళ రాజేశ్వర్ రెడ్డి జనగామ టికెట్ పై కన్నేశాడు. మరో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గత కొంతకాలంగా జనగామ, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గాల్లోని కొన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ముందడుగు వేశాడు. దీంతో పోచంపల్లి కి పలువురు బిఆర్ఎస్ కీలక నాయకులు, కార్యకర్తలు దగ్గర కావడంతో జనగామ టికెట్ పై కన్నేశాడు. కానీ 10 సంవత్సరాలుగా జనగామ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానంటూ టికెట్ నాకు తప్ప ఎవరికి రాదంటూ ధీమా వ్యక్తం చేస్తున్న ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి సొంత పార్టీ కార్యకర్తలే ఈసారి కొత్త నాయకత్వాన్ని -మిగతా 2లో

## "వే రిస్క్ అనలిటిక్స్" లో 5 మంది

# కిట్స్ వరంగల్ విద్యార్థులు ఎంపిక

**వరంగల్, ఆగస్టు 30, మనం న్యూస్ :** వే రిస్క్ అనలిటిక్స్ వారు 3 దశలలో ఇంటర్వ్యూలు 2 రోజుల పాటు కిట్స్ వరంగల్ క్యాంపస్ లో నిర్వచించారు అని మాజీ ఎంపి., కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు వెల్లడించారు. సాంకేతిక ప్రపంచ దిగ్గజ ఎంఎన్సి కంపెనీలు రాబోయే రోజులలో కిట్స్ ప్రాంగణ నియామకాల నిర్వహణకు సంసిద్ధత వ్యక్తం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ ఎంపి., కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, చైర్మన్, కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ



అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్ వారు మాట్లాడుతూ బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న 5 మంది విద్యార్థినీ విద్యార్థులు బహుళజాతి కంపెనీ హైదరాబాద్‌లోని వే రిస్క్ అనలిటిక్స్‌లో, సంవత్సరానికి 9.20 లక్షల ప్యాకేజీ శ్రేణితో యూఎస్ ఆధారిత సంస్థ అయిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఎంపికయ్యారు. ఈ సాఫ్ట్‌వేర్ కంపెనీ వారు 3 దశలలో ఇంటర్వ్యూ లు నిర్వహించినారు. వీరు వ్రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్, హెచ్ఆర్ రౌండ్ లను విజయవంతంగా నిర్వహించారు. 2022-2023 బ్యాచ్ కి చెందిన సిఈ, ఎంఈ, సిఎస్ఎం, సిఎస్ఈ, సిఎస్ఎన్, సిఎస్ఓ, ఐటి, ఈసిఈ, ఈసిఐ, ఈఈఈ వంటి 9 బ్రాంచ్ ల 946 -మిగతా 2లో

## జనగామ పీఠానికి చిక్కుముడి

**మొదటి పేజీ తరువాయి....** తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కొత్త నాయకత్వంలోనైనా జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వీలుంటుందేమోనని ఆశలు వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయం నుంచి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బిఆర్ఎస్ బాస్ కెసిఆర్ వెంటే ఉంటూ వెన్నుతట్టి ప్రోత్సహించడంతోపాటు ఆర్థికంగా సహాయం అందించడంలో ముందుండేవాడని కానీ పది సంవత్సరాలలో జనగామ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో భూ కబ్జాలు చేశాడంటూ తన సొంత కూతురే పోలీస్ స్టేషన్లలో కేసు పెట్టి తన పేరిట చేసినటువంటి భూమిని తిరిగి మున్సిపాలిటీకి రాసిస్తున్నానని ప్రకటించడంతో అధిష్టానానికి తెలియడంతో జనగామ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ టికెట్ కు ఎసరు పడింది. దీంతో జనగామ టికెట్ ఆశించేందుకు పలువురు బిఆర్ఎస్ నేతలు తమ తమ బలాలను చూపించుకుంటూ ర్యాలీ లు నిర్వహిస్తూ టికెట్ తమకి ఇవ్వాలంటూ నినాదాలు చేస్తున్నారు. జనగామ శాసనసభ టికెట్ కోసం పల్లా రాజేశ్వర్ రెడ్డి కేసీఆర్ వద్ద, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కేటీఆర్ వద్ద, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కవిత వద్ద పైరవీలు చేసుకుంటున్నారు. వీరే కాకుండా జనగామ నియోజకవర్గానికి సుపరిచితులైన మండల శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం కుమారుడు నాగపురి కిరణ్ కుమార్ టికెట్ ఆశిస్తున్నారు. టిక్కెట్టు మాత్రం ఎవరికి వస్తుందో కొన్ని రోజులు వెచి చూడవలసిందేనని పార్టీ నాయకులే చెవులు కోరుకుంటున్నారు. జనగామ బిఆర్ఎస్ పార్టీ మూడు వర్గాలు చిలిపోవడంతో కార్యకర్తలు ఆయోమయంలో పడుతున్నారు.

**కాంగ్రెస్ పార్టీలో ఇదే తీరు ......**

జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు నాయకులు టికెట్ మాకు ఇవ్వాలంటూ పొన్నాల లక్ష్మయ్య, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎర్రమల సుధాకర్, గిరి కొండల్ రెడ్డి అధిష్టానం వద్ద పడిగాపులు కాస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో బీ-ఫామ్ ఇచ్చేవరకు జనగామ నియోజకవర్గం టికెట్ ఎవరికి అనేది తెలియదని చెప్తున్నారు.

**బిజెపిలో అదే పరిస్థితి...**

జనగామ జిల్లా సాధనలో భాగంగా ఆరుట్ల దశమంత రెడ్డి తీవ్రంగా కష్టపడి జిల్లా సాధించుకోవడంలో ప్రముఖ పాత్ర పోషించి బిజెపి టికెట్ కోసం ఆశవావుల్లో అతను ఒకడిగా నిలిచాడు. బిజెపి అధిష్టానం వద్ద జనగామ టికెట్ నాకు ఇవ్వాలంటూ ముక్కెర తిరుపతి రెడ్డి, బెజాడి బీరప్ప లైన్ లో ఉన్నట్టు తెలుస్తుంది.

## "వే రిస్క్ అనలిటిక్స్" లో 5 మంది...

**మొదటి పేజీ తరువాయి.....** మంది విద్యార్థినీ విద్యార్థులు 9 బ్రాంచ్ ల నుండి వివిధ ఎంఎన్సి లలో 2022-23 సంత్సరానికి గాను 4.0 నుండి 31.0 లక్షల (ఎల్పిఏ) ప్యాకేజీతో ఎంపిక అయ్యారు అని తెలిపారు.

ప్రపంచంలోనే అగ్రశ్రేణి ఎంఎన్సి (ఎంఎన్సి) లలో జిఈ ఏవియేషన్, జిఈ ఎనర్జి, ఎక్స్పీరియన్ ఐడిసి, ప్రైస్ వాటర్ కూపర్స్, అకోలైట్ డిజిటల్, టిఏ డిజిటల్, ఒరాకిల్ మొదలగు వాటితో పాటు ప్రముఖ ఐటి కంపెనీలు ప్రాంగణ నియామకాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. విద్యార్థులు ఎల్లవేళలా తమ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నెమరు వేసుకుంటూ ఉద్యోగ సముపార్జన లో నిమగ్నము కావాలని కోరారు. కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ గెస్టలు, డైరెక్టర్ లీడ్ టీమ్ భార్గవ్ వేపచెడు, హెచ్ఆర్లు సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్లో జరిగిన మొత్తం 5 గురు ఎంపిక అయిన విద్యార్థులతో ఆఫర్ కనెక్ట్కి హాజరయ్యారు.

ఈ సందర్భంగా అతిథి, డైరెక్టర్ లెడ్ టీమ్ అండ్ హెచ్ఆర్, వే రిస్క్ అనలిటిక్స్, భార్గవ్ వేపచెడు మాట్లాడుతూ గ్లోబల్ అనలిటిక్స్ కంపెనీ కన్సల్టింగ్, సేవల సంస్థ అని హైలైట్ చేశారు. ఇది పరిశ్రమల అంతటా ఉన్న సంస్థలను ఉన్నతంగా నడిపేందుకు వీలు కల్పిస్తుంది అని సగర్వంగా తెలిపారు. కిట్స్ వరంగల్ కోశాధికారి పి నారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థులు స్థిరమైన అభ్యాసం, వారి తాజా సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం మంచి ప్లేస్మెంట్ లను పొందడానికి దారి తీస్తాయి అని సగర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ, టీచింగ్ అండ్ లెర్నింగ్ ప్రాసెస్ (టిఎల్పి)లో ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ (ఐఐఆర్ఇ) విధానాలను అనుసంధానం చేయడం ద్వారా ఔట్కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ (ఒబిఇ) పద్ధతులను సమర్థవంతంగా అమలు చేశామన్నారు. ఇది మా విద్యార్థులు సాంకేతికంగా ఉన్నతంగా, నైతికంగా బలంగా మారడానికి దారితీస్తుంది ఈ విజయానికి ప్రధానంగా అధ్యాపకుల బహుముఖ అంతర్గత శిక్షణ కార్యక్రమాలు, పరిశ్రమ నిపుణుల బాహ్య శిక్షణ కార్యక్రమాలు కారణమని, మా గర్వించదగిన పూర్వ విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులుగా, ఎప్పటికప్పుడు సాఫ్ట్వేర్, ఐటి, కోర్ కంపెనీల పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్లోని అన్ని శాఖల పాఠ్యాంశాలను అప్గ్రేడ్ చేయడంలో చురుకుగా పాల్గొంటున్నారు అని తెలిపారు. కిట్స్ కళాశాల యాజమాన్యం సభ్యులు, ఫార్మర్ రాజ్యసభ, ఎంపి, కిట్స్ చైర్మన్, కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్స్ ప్రొఫెసర్ వై పురందర్, వివిధ విభాగాల హెడ్లు, అందరు డీన్ లు, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది ఎంపికైన 5 గురు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఉత్తర అమెరికా క్రైస్తవ తెలుగు వార్షిక మహా సభలో పాల్ ఇమాన్యుయేల్







**శ్రీనగర్ కాలనీ, ఆగస్టు 30, మనం న్యూస్ : ఉత్తర అమెరికా లో జరుగుచున్న క్రైస్తవ తెలుగు వార్షిక మహా సభలో పాల్ ఇమాన్యుయేల్ గొప్ప వాక్యమందించారు. ఈ మహా సభకు అమెరికా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుండి విశ్వాసులు హాజరైనారు.**




## మీ అభిమానానికి ధన్యుడను

**మొదటి పేజీ తరువాయి....** కార్మికులు దొరికే ఖార్కానగా చూశారు తప్ప మన ఎదుగుదలకు ఎప్పుడు ఎవరి తోడ్పాటు అందించలేదు మీ తలాపున కలెక్టరేట్ తీసుకొచ్చాం ముఖ్యమంత్రి ని అడిగి ప్రాధేయపడి పేదల మధ్యనే కలెక్టరేట్ ఉండాలని ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. మీది లేబర్ కాలనీ కాదు సంపన్నుల కాలనీగా మారబోతుందని ఎమ్మెల్యే అన్నారు లేబర్ కాలనీ అనేది ఒక అప్పటి మాట ఉన్నత వర్గాలు సంపన్నులు ఉండే కాలనీగా ఉంటారనేది నేటి మాట ఇక్కడ గజం స్థలం లక్షల్లో ఉంది ప్రజల ఆస్తి విలువ భారీ మొత్తంలో పెరిగింది కాబట్టి ఇక్కడ ఉన్న వాళ్ళు లేబర్లు ఎట్లా అవుతారు సంపన్నులు అవుతారు ఎమ్మెల్యే అన్నారు.



కలెక్టర్ ఆఫీస్ నిర్మాణ పనులు మొదలయ్యాయి అంటే ఇక్కడ ఇంకా మరింత గొప్పగా అభివృద్ధి చెందుతుంది కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో వస్తున్న ఫలితాలను గల్లి గల్లికి తీసుకుపోవడానికి ఎమ్మెల్యేగా నేను తాపత్రయపడుతున్నానని ఎమ్మెల్యే అన్నారు ఇదే ప్రాంతంలో 'ఓ' సిటీ లోని ప్లే గ్రౌండ్ దగ్గర డిస్టిక్ స్పోర్ట్స్ హెడ్ ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగింది. పరిపాలన సముదాయమంతా ఇక్కడే ఏర్పాటు చేయడం వల్ల అధికారులందరూ ఇక్కడే ఉంటారు. కలెక్టరేట్ సముదాయం ఇక్కడికి తీసుకు రావాల్సిందని కారణమేంటంటే చుట్టూ దళితులు మైనారిటీలు బిసి లు క్రిస్టియన్లు అందరూ బతికే నిరుపేద ప్రాంతం కాబట్టి ఇక్కడ కలెక్టరేట్ ఏర్పాటు చేయడం వల్ల చుట్టూ ఉన్న ప్రజలకు ఉపాధి దొరకడమే కాకుండా వారి ఆస్తి విలువ పెరుగుతుందని దృఢ సంకల్పంతో కలెక్టరేట్ ఇక్కడికి తీసుకొని రావడం జరిగింది అని ఎమ్మెల్యే అన్నారు.

కలెక్టరేట్ ఏర్పాటలో నా వ్యక్తిగత స్వార్థం ఏమీ లేదని ముఖ్యమంత్రి ని ప్రాధేయపడటం జరిగింది ముఖ్యమంత్రి కూడా ఈయన మొండి తనం ఈనదే అంటూ ఆ కలెక్టరేట్ అజంజాహి మిల్లు స్థలంలో ఏర్పాటు చేయండి అని ఆనాడు ఉత్తర్వులు ఇచ్చారు

ముఖ్యమంత్రి కేసీఆర్ కి మనం రుణపడి ఉండాలి ఆజాంజాయి మిల్లు పనిచేసిన కార్మికులు 319 మందికి హసన్పర్తి లో స్థలాలు కేటాయించి మనకు ఇక్కడ కలెక్టరేట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్ఆర్టి, టిఆర్టి కాలనీ రిజిస్ట్రేషన్ పక్రియ గురించి నేను మొదటిగా ముఖ్యమంత్రి ని కలవడం జరిగిందని ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీకి రిఫర్ చేయడం జరిగిందని ఆనాటి నుండి మొదలైన ప్రక్రియ పట్టుబట్టి రిజిస్ట్రేషన్లకు మొదలయ్యాయి అని ఎమ్మెల్యే అన్నారు. ఎస్ఆర్టి, టిఆర్టి కాలనీ రిజిస్ట్రేషన్ అనేది చాలా చిన్న ప్రక్రియ కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోకపోవడం వలన అది పెద్దగా మారింది నేడు నాయకులమని చెప్పుకుంటూ తిరిగే కొందరు సంక్రాంతి గంగిరెద్దులల వస్తున్నారని వారందరిని నేను అడుగుతున్నా కరోనా కష్టకాలంలో ప్రజలను వదిలేసి మీరు ఎక్కడున్నారు ఒక నాయకుడు ఫామ్ హౌస్ లో పడుకుంటే మరో నాయకుడు పౌల్ట్రీ లో ఉన్నాడు ప్రజలు గోసపడుతుంటే మీ ప్రాణాల కోసం మీరు ఆరాటపడ్డారు తప్ప ప్రజల బాగు కోసం పాటుపడలేదు గతంలో నాకు ఆపరేషన్ జరిగి కరోనా లాంటి సమయంలో బయట తిరిగితే ప్రాణాలు పోతాయని తెలిసి కూడా ప్రజల కోసం పని చేయడం జరిగింది 25 వేల మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశాను, హాస్పిటల్ లో బెడ్స్ రెమెడీసివర్ ఇంజక్షన్ ఇప్పించడం చేశాం, ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తే మన ప్రాంత బిడ్డలు ఆ ఉద్యోగాలు సంపాదించాలనే సంకల్పంతో కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేసి భోజన సదుపాయం మెటీరియల్ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.

మన బిడ్డలు ఉపాధి కల్పన జరగాలి ఆర్థిక అభివృద్ధి చెందాలి పేదలు గొప్పగా బతకాలని దృఢ సంకల్పంతో ఈ ప్రాంతంలో తాను అహర్నిశలు శ్రమిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు 1250 కోట్లతో 24 అంతస్థులతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మన నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు అతి త్వరలో ప్రారంభించి ఎక్కడా లేని వైద్యం మన వరంగల్ తూర్పులో జరగబోతుందన్నారు. ఈ ప్రాంతం ముంపుకు గురి కాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తున్నామని వాడ వాడన సిసి రోడ్లు ప్రధాన రహదారులన్నీ ఇప్పటికే పూర్తి చేశామని అభివృద్ధికి నోచుకోని వరంగల్ తూర్పు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుం దన్నారు. నియోజకవర్గంలో ఏడు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని ఒక్కో విద్యార్థికి లక్ష 20 వేల రూపాయలు వెచ్చించి నాణ్యమైన విద్యా మంచి భోజన సదుపాయం అందిస్తున్నామన్నారు మన ప్రజలు బాగుండాలని దళిత బంధు గృహలక్ష్మి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ ఇలా ముఖ్యమంత్రి నేతృత్వంలో ఉన్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.

ప్రజల కోసం ఎన్నుకోబడిన వ్యక్తి ప్రజలను ఎలా బాగు చేయాలని చూడాలి తప్ప వాళ్ళ వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేయకూడదు అన్నారు గత పాలకులు తమ వ్యక్తిగత స్వార్థం చూసుకున్నారు తప్ప ప్రజల ఎదుగుదలకు ఏమాత్రం తోడ్పాటున అందించలేదన్నారు

నేను గతంలోనే చెప్పాను ఎమ్మెల్యే నన్నప్పుడు నరేందర్ అనే వ్యక్తి ఒక్క రూపాయి చేయిచాచి అడిగిన గజం జోలికి పోయిన రాజకీయ సన్యాసం తీసుకుంటా చౌరస్తాలో ముక్కు నేలకు రాస్తానని చెప్పడం జరిగిందని అదే మాట కట్టుబడి ఉన్నానన్నారు నేను ఆ ఛాలెంజ్ విసిరిన తర్వాత ఏ ఒక్కడు ఆ చాలెంజ్ స్వీకరించలేదు అన్నారు ఎందుకంటే నేను ప్రజల కోసం మంచి చేసే మనిషిని ప్రజల బాగుకోరే మనిషిని కాబట్టి నేను అట్లాంటి పని చేయను గరీబోళ్లం కదా అని ఏది పడితే అది అంటే సహించబోము రాబోవు ఎన్నికల్లో ఈ ఫలితాలే మీకు బుద్ధి చెప్తాయని అన్నారు. మొన్న కేటీఆర్ వచ్చినప్పుడు ప్రజలందరూ నన్ను ఆశీర్వదించడానికి పెద్ద ఎత్తున రావడం చాలా సంతోషకరమని అదే స్ఫూర్తితో రేపు ఓటు కారు గుర్తుపై వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. నేడు ఈఎస్ఆర్టి, టిఆర్టి కాలనీ ప్రజలు డివిజన్ ప్రజలు నన్ను ఇంత పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికి ఇంత గొప్పగా సన్మానించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈఎస్ఆర్టి, టిఆర్టి కాలనీ రిజిస్ట్రేషన్ అనేది నా కర్తవ్యం నా ప్రాంత బిడ్డలకు నేను చేసుకున్నానని ఎమ్మెల్యే అన్నారు

## పల్లారుగూడలో పర్యటించిన ఎమ్మెల్యే చల్లా

**-రూ 85 లక్షలతో గ్రామంలో నూతనంగా వేసిన సిసి రోడ్ల ప్రారంభం..**

**-1264 మంది రైతులకు రూ 1 కోటి 7 లక్షలకు పైగా విలువైన పంట నష్టపరిహారం చెక్కులు అందుచేత..**



**సంగెం, ఆగస్టు 30, మనం న్యూస్ :** సంగెం మండలం పల్లారుగూడ గ్రామంలో బుధవారం స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పలు కాలనీలలో కాలినడకన తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రూ 85 లక్షలతో నూతనంగా వేసిన సిసి రోడ్లు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అకాల వర్షాలకు పల్లారుగూడ, విఆర్ఎన్ తండ, వంజరపల్లి, పోచమ్మతండ గ్రామాలలో పంటనష్టపోయిన 1264 మంది రైతులకు గాను 1 కోటి 7 లక్షల 4 వేల రూపాయల విలువచేసే నష్టపరిహారం చెక్కులు రైతులకు ఎమ్మెల్యే అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరికలు

**-గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నరేందర్**



**వరంగల్ టౌన్, ఆగస్టు 30, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 18 వ డివిజన్ శాలిని నగర్ చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు సుమారు 30 మంది ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదని కార్యకర్తలే పార్టీకి వెన్నుదన్ను అని ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తాము చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై నేడు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ని బలపరుస్తూ తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు గడ్డమీది రాజేష్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# వయో వృద్ధులకు ట్రిబ్యునల్ బెంచ్ వరం



**బాలసముద్రం, ఆగస్టు 30, మనం న్యూస్ :** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సీనియర్ సిటిజన్స్ ఆక్ట్, ట్రిబ్యునల్ బెంచ్ పై అవగాహన, సీనియర్ సిటిజన్స్ ఓటు హక్కు పై అవగాహన హన్మకొండ లోని లార్డ్ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధుల కి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ట్రిబ్యునల్ బెంచ్ వృద్ధులకు ఎంతో ఉపయోగ పడుతుంది అన్నారు వివిధ వృద్ధాశ్రమాలలో ఉన్న వారు తమకు ఎవరు లేరని, ఒంటరి వారిమనే దిగులు చెందవద్దని, వృద్ధులకు చేయూత నివ్వడానికి అందరం ఉన్నామని అన్నారు. నేటికాలంలో వయోవృద్ధులను వేధించడం, నిర్లక్ష్యం చేయడం అనేది ఎక్కువగా జరుగుతుందని ఈ విషయం బయట ప్రపంచానికి చెప్పలేని సమస్యగా రూపుదాల్చిందని ఆవేదన వెలిబుచ్చారు. వయోవృద్ధుల పట్ల సానుభూతితో కాకుండా సహానుభూతితో చర్యలు అందించాలని కోరారు. వేధింపులకు గురైన వయోవృద్ధులు తగు సలహా పునరావాసం నిమిత్తం 14567 టోల్ ఫ్రీ నంబర్లలో సంప్రదించాలని కోరారు. వృద్ధులు తమ ఓటు హక్కుని వినియోగించు కోవాలని, పోలింగ్ బూత్ దగ్గరకు రాలేని వారు దరఖాస్తు చేసుకుంటే వారి దగ్గరకు అధికారులు వచ్చి వేయించే వెసులుబాటు ఈసారి ప్రభుత్వం కల్పించిందని వినియోగించు కోవాలని డాక్టర్ అనితా రెడ్డి వృద్ధులకు తెలియచేసారు. డాక్టర్ అనితా రెడ్డి తోపాటు, లార్డ్ వృద్ధ ఆశ్రయం నిర్వహకులు నరేష్ గౌడ్, అజయ్, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

### గొర్రెకుంట గ్రామంలో పర్యటించిన

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, కమిషనర్ రిజ్వాన్ బాషా





**వరంగల్ టౌన్, ఆగస్టు 30, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామంలో పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిడబ్ల్యుఎంసీ కమిషనర్ రిజ్వాన్ బాషా బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలను కలిసి మాట్లాడారు. రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న వారందరికీ ప్రభుత్వం అందించే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇంకా ఎవరైనా ఉన్న వారికి కూడా ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా అధికారులు, రెవెన్యూ అధికారులు, కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రెరా నిబంధనలకు విరుద్ధంగా

## నిర్మాణాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థలను నియంత్రించాలి

**డాక్టర్ పల్లెపాడు దామోదర్**



**శ్రీనగర్ కాలనీ, ఆగస్టు 30, మనం న్యూస్ :** రెరా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థలను నియంత్రించాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా పల్లెపాడు దామోదర్ కోరారు. బుధవారం ఉదయం హైదరాబాద్ లోని రెరా రాష్ట్ర కార్యాలయంలో రెరా చైర్మన్ డా ఎన్ సత్యనారాయణ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిసిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, ఏఐసిడబ్ల్యూసి ఉపాధ్యక్షుడు డా ఎం భీం రెడ్డి, సౌత్ రాష్ట్రాల కో-కన్వీనర్ డా హరిప్రియ నేటి కార్యక్రమం పాల్గొన్నారు. తెలంగాణా రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వరంగల్ జిల్లాలు, పరిసర ప్రాంతాల్లో విచ్చలవిడిగా రియల్ ఎస్టేట్ సంస్థలు భారీ వ్యాపార ప్రకటనలతో, నిర్మాణాలు పూర్తి కాకున్నా, తప్పుడు వాగ్దానాలతో, అడ్వాన్స్ బుకింగ్ లతో పెద్ద మొత్తంలో డబ్బులను వసూలు చేస్తూ, అనుచిత వ్యాపార విధానాలను అవలంభిస్తున్నారని రెరా చైర్మన్ కు విన్నవించడం జరిగింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 20 నుండి 50 అంతస్తుల కు పైగా హై రైస్ బిల్డింగ్ నిర్మాణాలలో కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం వినియోగదారుల ప్రతినిధులు రెరా చైర్మన్ సత్యన్నారాయణ కు తెలిపారు. కాబట్టి వినియోగదారుల్లో రెరా చట్టం 2016 తోపాటు నేషనల్ బిల్డింగ్ కోడ్ 2005, బిల్డింగ్ రూల్స్ 2012, తెలంగాణా మునిసిపాలిటీ ల చట్టం 2019, వినియోగదారుల రక్షణ చట్టం 2019 అడ్వర్టైజ్మెంట్ స్టాండర్డ్స్ నిబంధనలు పై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని రెరా చైర్మన్ ను కోరడం జరిగింది.

## నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన



సంగెం, ఆగస్టు 30, మనం న్యూస్ : సంగెం మండలం గొల్లపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గవర్నర్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొన్న ఈవి శ్రీనివాస్ రావు



వరంగల్, ఆగస్టు 30, మనం న్యూస్ : బుధవారం రోజున హైదరాబాద్ రాజభవన్ లోని దర్బార్ హాల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డా తమిళసై సౌందర్ రాజన్ అధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం జరిగింది. ఈ రక్షాబంధన్ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. రక్షాబంధన్ కార్యక్రమంలో ఈవి శ్రీనివాస్ రావు కు గవర్నర్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమలో తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా, సీఈఓ మదన్ మోహన్ రావు, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఎం రమేష్, ఓ శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, జి అమరేందర్ రెడ్డి, నటరాజ్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లకు కిట్లు అందజేత



కాటారం, ఆగస్టు 30, మనం న్యూస్: కాటారం తహసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ లకు బిఎల్ఓ కిట్లను తహసిల్దార్ నాగరాజు బుధవారం అందజేశారు. ఎన్నికల విధుల నిర్వహణకు అవసరమైన కిట్లను ఉపయోగించాలని బిఎల్ఓ లకు తహసిల్దార్ నాగరాజు సూచించారు. అలాగే ఓటర్లకు అవగాహన కల్పించి ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోనేల చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు బిఎల్వోలు ఉన్నారు.

# బోనమెత్తిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

వరంగల్ శివనగర్, ఆగస్టు 30, మనం న్యూస్ : తెలంగాణ సంస్కృతిని, ప్రజల సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగను డివిజన్ 37 బుదగజంగాల కాలనీ (శంభునిపేట) లోని పోచమ్మ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకొని అమ్మవారి ఆలయాలకు వచ్చారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్



అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు. అమ్మవారికి బోనాలు ఎత్తి మొక్కులు సమర్పించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ దేవతలను ఆరాధించడం, భక్తి శ్రద్ధలతో బోనాల పండుగను నిర్వహించుకోవడం శతాబ్దాల క్రితమే మొదలైందని అన్నారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతిలో ఒక భాగమని, మన సంప్రదాయాలను ప్రతిబింబింప జేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలపై పోచమ్మ తల్లి కరుణ చూపాలని, వారి కుటుంబాలకు సుఖశాంతులు కలుగజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కిరణ్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు కందిమళ్ల మహేష్, 37 వ డివిజన్ అధ్యక్షులు గోల రాజ్ కుమార్, అరుణ్, శ్రీనివాస్, నిరంజన్, మధు, ముఖేష్, రాజ్ కుమార్, కిషోర్, సుభాష్, భీం, కుమార్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై బిజెపి పోరుబాట

### -వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు దేవరకొండ అనిల్

హసన్‌పర్తి, ఆగస్టు 30, మనం న్యూస్ : ప్రజా సమస్యలపై బిజెపి పోరుబాట అనే నినాదంతో బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ పెగడపల్లిలో వర్ధన్నపేట నియోజకవర్గం నాయకులు దేవరకొండ అనిల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీతో గెలిచిన వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ విలీన గ్రామాలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని ఆరోపించారు. పెగడపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పూర్తిగా



ధ్వంసమైన 9 సంవత్సరాల నుండి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటో డివిజన్లో బిజెపి అభ్యర్థి కార్పొరేటర్ గా గెలిచిందనే అక్రోశంతో డివిజన్ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా కేవలము కార్పొరేటర్ నిధులైన 50 లక్షలతో కొన్ని అభివృద్ధి పనులు చేయడం జరిగిందని డివిజన్ అభివృద్ధికి నిధుల కోసం ఎమ్మెల్యే, మేయర్, మున్సిపల్ కమీషనర్లను కలిసి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలోని ముచ్చర్ల, పలివెలుపుల, ఎర్రగట్టు ప్రాంతాలలో డ్రైనేజీ, అంతర్గత రోడ్ల లేక ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు చేయలేని పని మరోసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన తర్వాత చేస్తారా అని తెలిపారు. 9 ఏళ్లుగా ఎలాంటి అభివృద్ధి చేయని మిమ్మల్ని రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అనిల్ పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి జరిగే మాధవి, మాజీ సర్పంచ్ తాబేలు రమేష్, బిట్ల రాజేందర్, లింగాల కుమార్, చల్లా ప్రశాంత్ రెడ్డి, రుద్రారపు స్వామి, అలవాల రాజు, తిరుపతి యాదవ్, సకినాల లింగయ్య, ఎల్ల గౌడ్, బొంత మహిపాల్, పూజారి కుమార్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



చెన్నారావుపేట, ఆగస్ట 30, మనం న్యూస్ : చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థినిలు విద్యార్థులకు, అధ్యాపకులకు రాఖీ కట్టి రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం హెచ్ఎం కరుణాకర్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకనే రక్షాబంధన్ అని పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు వల్ల వేణు, కృష్ణమోహన్, బొనగాల రమేష్, రమేష్, పద్మ, రోజా, కవిత తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



కాటారం, ఆగస్టు 30, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. తెలంగాణ విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించి, ఉద్యోగ భద్రతతో కూడిన ఎం. టి. ఎస్ ను అమలు చేయాలని ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను తెలంగాణ విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాటారం మండలానికి చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు గ్యానం సారయ్య

## సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి



**వెంకటాపురం నుగూరు, ఆగస్ట్ 30, మనం న్యూస్ :** కార్మికుల పేదల హక్కుల కోసం కడవరకు పోరాడిన యోధుడు జ్ఞానం సారయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జ్ఞానం సారయ్య రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానం సారయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ అమరజీవి సారయ్య శ్రమ జీవుల హక్కుల కోసం నిరంతరం పోరాటాల్లో ముందుండి నడిపించే వారిని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం, లక్ష్య సాధన కోసం శ్రమించిన వ్యక్తి సారయ్య అని అన్నారు. సారయ్య లేమి శ్రమజీవుల ఉద్యమ పోరాటానికి తీరని లోటు అన్నారు. ఆయన లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. కామ్రేడ్ సారయ్య శ్రమజీవులు హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరుగని పోరాటం చేసి, జీవిత చరమాంకం వరకు ఎర్ర జెండాను వీడని వ్యక్తి సారయ్య అని అన్నారు. ఆయన ఆశయాన్ని ముందుకు నడిపి పల్లె పల్లెల్లో ఎర్రజెండాను బలోపేతం చేసిన నాడే గ్యాన సారయ్యకు మనమిచ్చే ఘనమైన నివాళి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దావూద్, ఆదినారాయణ, కట్ల నరసింహాచారి, సంజీవ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులను అవమానపరిచిన అధికారులపై కలెక్టరుకు ఫిర్యాదు



**కాటారం, ఆగస్టు 30, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్, మల్హర్ రావు, మహా ముత్తారం, పలిమెల, కాటారం మండలాల జడ్పీటీసీ లు, ఎంపీపీ లు, ఇతర ప్రజాప్రతినిధులు కొందరు జిల్లా, మండల అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రాకు బుధవారం ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో కొంతమంది జిల్లా మండల అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా ప్రజాప్రతినిధులను అవమానపరుస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉదాహరణకు మంగళవారం కాటారంలో జరిగిన బిసి బందు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుతో నిర్వహించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు సరైన సమాచారం ఇవ్వకుండా.. ప్రజాప్రతినిధులను అవమాన పరిశీల వ్యవహరిస్తున్న అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల పలువురు జడ్పీటీసీ లు, ఎంపీపీ లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ మాజీ సర్పంచ్



**దామెర, ఆగస్టు 30, మనం న్యూస్ :** దామెర మండలం ల్యాదెళ్ళ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాదాసి వెంకటేశ్వర్లు, ప్రస్తుత ఉప సర్పంచ్ మాదాసి కీర్తి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గెలుపుకు కృషి చేస్తామని వెంకటేశ్వర్లు, కీర్తి తెలిపారు. పార్టీపై నమ్మకంతో చేరిన వారికి పార్టీ అండగా ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఎంపిపి కాగితాల శంకర్, మండల అధ్యక్షులు గండు రాము, వైస్ ఎంపిపి జాకీర్ అలి, నాయకులు జన్ను మల్లయ్య పాల్గొన్నారు.

# మట్టి గణపతులే భేష్




**లింగాల ఘనపురం, ఆగస్టు 30, మనం న్యూస్ ఆగస్టు :** పర్యావరణం కాలుష్యం కాకుండా ఉండేదుకు మట్టి గణపతి శ్రేయస్కరమని జిల్లా విద్యాశాఖాధికారి రాము అన్నారు. బుధవారం లింగాల ఘనపురం మండలంలోని బండ్లగుడెం కస్తూర్బా బాలికల పాఠశాలలో మట్టి విగ్రహాల ప్రాముఖ్యత పై నేషనల్ గ్రీన్ కార్ప్ ఆధ్వర్యంలో జరిగిన ఒక్క రోజు వర్క్ షాప్ కార్యక్రమానికి డీఈఓ రాము హాజరైయారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించే సంస్కృతి, సాంప్రదాయాలు మనవి అన్నారు. వినాయక చవితి ప్రకృతితో ముడిపడి ఉందని తేలిపారు. వినాయకుడి ఆవిర్భావం ప్రకృతి సహజ పదార్థాల నుండే జరిగిందని నమ్మే మనం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి ప్రకృతి విరుద్ధ పదార్థాలతో తయారైన గణపతికి దూరంగా ఉండాలని సూచించారు. జీవానికి ఆధారం భూమి అని భూమినుండే ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని తద్వారానే మన ఆరోగ్య సంరక్షణ సాధ్య పడుతుందన్నారు. చెరువుల, కాలువల అడుగున చేరిన పూడిక తీసి ఆ బంక మట్టితో తయారుచేసే గణపతి శ్రేష్టం మని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారి గౌసియా బేగం, రాష్ట్ర ఎన్‌జిసి రిసోర్స్ పర్సన్ రాజశేఖర్, ఎంఈఓ చంద్రారెడ్డి, నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# సిసి కెమెరాలపై అవగాహన సదస్సు

### -ఎస్ఐ సుధాకర్ సూచన



**టేకుమట్ల, ఆగస్టు 30, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ ఆదేశాల మేరకు టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ సిసి కెమెరా లపై అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం ఎస్సై గట్ల సుధాకర్ మాట్లాడుతూ టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచనలు చేశారు కనీసం ప్రతి గ్రామంలో నాలుగు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమా రవీందర్, ఉపసర్పంచ్ పుప్పాల రాజు, ఎస్ఐ తోపాటు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, కానిస్టేబుల్ మహేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# తల్వార్ల వ్యవహారం పై చర్యలు ప్రారంభించిన పోలీసులు



**వరంగల్, ఆగస్టు 30, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తల్వార్లు, కత్తులను బహిరంగాను ప్రదర్శించడంతో పాటు తల్వార్లను పట్టుకొని దిగిన ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ప్రధాన కూడళ్ళ లో ఏర్పాటు చేస్తుండంతో పై చర్యలు తీసుకుంటామని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ప్రకటన విడుదల నేపథ్యంలో కేయుసి పోలీసులు చర్యలను ప్రారంభించారు. చర్యల్లో భాగంగా బుధవారం గోపాల్‌పూర్ రోడ్ లోని గ్రామ పంచాయితీ పరిసరాల్లో ఓ యువ నాయకుడు తల్వార్ పట్టుకొని ఉన్న ఫోటో ఫ్లెక్సీ ని కేయుసి పోలీసులు తొలగించారు.

# మనసున్న మహారాజు కేసీఆర్

### -చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే రాజయ్య



**లింగాల ఘనపురం, ఆగస్టు 30, మనం న్యూస్ :** తెలంగాణా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిన మనసున్న మహారాజు సిఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొని 112 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, తహసీల్దార్ వినయ లత, ఎంపిడిఓ సురేందర్ నాయక్, ఎంపిఓ మల్లికార్జున్, ఎంపిటిసిల మండల అధ్యక్షులు గండి మంగమ్మ యాదగిరి, దిశ కమిటి మెంబర్ భాగ్యమ్మ, పార్టీ మండల అధ్యక్షులు బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సల్లంగా ఉండాలి





## -ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్ టౌన్, ఆగస్టు 30, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని లెనిన్ నగర్ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రతిష్టా యాగ మహోత్సవం, బోనాల పండుగకు ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బుధవారం హాజరై ఆ పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లెనిన్ నగర్, నియోజకవర్గ ప్రజలు పోచమ్మ తల్లి ఆశీస్సులతో అందరు సల్లంగా బతకాలి అని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. లెనిన్ నగర్ ప్రజలకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశామని రోడ్లు మోరీలు, పట్టాలు ఇంటి నంబర్ అన్ని విధాలుగా అండగా ఉన్నామన్నారు. పోచమ్మ తల్లి దేవాలయాలనికి నా వంతుగా 50 వేల రూపాయలు అందించడం జరిగిందని ఆ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఇంత గొప్పగా అభివృద్ధి చేసిన తనని నిండు మనసుతో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, బిఆర్ఎస్ నాయకులు చింతాకుల సునీల్, ఎండి ఉల్ఫాత్, కాలనీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు కమలాకర్, యాదగిరి, విద్యాసాగర్, అశోక్, విజయ్, కుమార్ లతో పాటు ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్





**వరంగల్ టౌన్, ఆగస్టు 30, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బుధవారం పలు శుభ కార్యాలలో పాల్గొన్నారు. 39 వ డివిజన్ లోని అన్నపూర్ణ పరపతి సంఘ భవనంలో జరిగిన సాయి శరణ్య మహేందర్ ల వివాహ వేడుకకు, రంగశాయిపేట లోని గ్రాండ్ సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకకు, హన్మకొండ ఏఆర్ఆర్ గార్డెన్స్ లో జరిగిన కైలాస శివరంజని శంకర్ కుమార్తె మనస్విని శ్రవణ్ కుమార్ వివాహ వేడుకకు, హన్మకొండ ములుగు రోడ్ లోని వజ్ర గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట జెడ్ఆర్సిసి మెంబెర్ చింతాకుల సునీల్, డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్, పగడాల సతీష్, రమేష్, రవి ముఖ్య నాయకులు ఉన్నారు.

# మారెమ్మ తల్లి దీవెనలు మనందరిపై ఉండాలి





**వరంగల్, ఆగస్టు 30, మనం న్యూస్ :** బుడగజంగాల వారి కుల దైవం మారెమ్మ బోనాల సందర్భంగా 37 వ డివిజన్ గిరిప్రసాద్ నగర్ లో మారెమ్మ తల్లిని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మారెమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నట్టు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వేల్పుల నందిని సతీష్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, ఎండి ఉల్ఫాత్, భిక్షపతి, రాజారాం, సంపత్, కొమురయ్య, మల్లికార్జున్, ఎల్లయ్య, సారంగం ముఖ్య నాయకులు ఉన్నారు



## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



**కాటారం, ఆగస్టు 30, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. తెలంగాణ విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించి, ఉద్యోగ భద్రతతో కూడిన ఎంటిఎస్ ను అమలు చేయాలని ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను తెలంగాణ విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాటారం మండలానికి చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ శివనగర్, ఆగస్టు 30, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని శంభునిపేటలో పోచమ్మ, మారెమ్మ బోనాల సందర్భంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ హాజరై బోనం ఎత్తి ప్రజలందరు ఆ పోచమ్మ మారెమ్మ ఆశీర్వాదంతో అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, బిఆర్ఎస్ నాయకులు చింతాకుల సునీల్, ఎండి ఉల్ఫాత్, ఫిరోజ్ ముఖ్య నాయకులు హాజరయ్యారు

## సంచార వాహనం ద్వారా సహృదయ అనాథ ఆశ్రమంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**హనుమకొండ సుబేదారి, ఆగస్టు 30, మనం న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ శాఖ అద్వర్యంలో మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వయో వృద్ధులకు సేవలందించేందుకు సంచార వాహనం ద్వారా సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమం లో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరమును హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికేర్ యూనిట్ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో ఈ సంచార వాహనం ద్వారా వృద్ధులకు బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుంది అని తెలిపారు. సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితముగా మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ సిహెచ్ సంధ్యారాణి, రెడ్ క్రాస్ డాక్టర్ టి మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.